జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 11 ఏప్రిల్ 2026 పేజీలు : 8


## యోగాతోనే శారీరక మానసిక ఆరోగ్యం సాధ్యం



# జోరుగా "మట్టి" అక్రమ రవాణా




### నిబంధనలు బేఖాతరు

### ప్రభుత్వ ఖజానాకు గండి

మట్టి అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అధికార యంత్రాంగం 'మామూలు'గా వ్యవహరిస్తుండడంతో మట్టి అక్రమార్కులు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లు గా ఉంది. కనీస నిబంధనలు పాటించకున్నా కూడా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ప్రభుత్వ ఖజానాకు లక్షల రూపాయలకు గండిపడుతోంది

## రహదారి ప్రమాదాల నివారణకు సమన్వయ చర్యలు తీసుకోవాలి



ఆసిఫాబాద్ జిల్లాలో రహదారి ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎస్పీ నీతికాపంత్, అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావు కలెక్టర్‌తో కలిసి పాల్గొన్నారు. రెవెన్యూ, పోలీస్, రవాణా, రహదారి భవనాలు, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, జాతీయ రహదారులు, విద్యా, వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు హాజరయ్యారు.

## సర్కారు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నేరడిగొండ ఏప్రిల్ 10:ప్రజాజ్యోతి,: గ్రామాల్లోని చిన్నారులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవు తుందని తేజపూర్ గ్రామ సర్పంచ్ సింగరి వసుంధర నవీన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తేజపూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆమె స్వయంగా పౌష్టికాహారాన్ని అందజేశారు. అనంతరం కేంద్రంలోని పిల్లల తల్లిదండ్రులతో ముఖాముఖి మాట్లాడి, కేంద్రం ద్వారా అందుతున్న ఆహార నాణ్యతను, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త భీమ బాయి, గ్రామ పెద్దలు, యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం









**స్టేడియంలో ప్రజలతో కలిసి యోగాసనాలు చేసిన కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 10, (ప్రజా జ్యోతి)** ఆరోగ్యవంతమైన సమాజని ర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షాస్పష్టం చేశారు. మారుతున్న జీవనశైలిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని అధిగమిం చేందుకు, శారీరక, మానసిక సమతుల్యత సాధించేందుకు యోగా అత్యుత్త మ సాధనమని ఆయన పేర్కొన్నారు. తెలం గాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక', 'తెలంగాణ రైజింగ్ 2047' కార్య క్రమాల్లో భాగంగా శుక్రవారం ఉదయం పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ప్రపంచ హోమియోపతి దినో త్సవం, ఆయుష్ డే సందర్భంగా 'హెల్త్ వీక్' వేడుకలలో యోగాశిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజలు, అధికారులు, విద్యార్థులతో కలిసి యోగాస నాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ఆరోగ్యం కోసం కలి సికట్టు గా.. విజ్ఞానంతో ముందుకు" అనే నినాదం తో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితం లో కనీసం అరగంట సమయం యోగా లేదా వ్యాయామానికి కేటాయించాలని సూ చించారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. జిల్లాను ఆరోగ్యవంతమైన సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు భాగస్వామి కా వాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. యోగా ద్వారా శరీర దృఢ త్వంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రాజే శ్వర్, మున్సిపల్ చైర్మన్ బం డారి అనూష, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేంద్ర మోడీ రాథోడ్, ఇతర అధికా కృరులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘణంగా డాక్టర్ సామ్యూల్ హానెమన్ జయంతి






**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 10, (ప్రజా జ్యోతి)**హోమియోపతి పీత మహుడు డాక్టర్ సామ్యూల్ హానెమన్ 271వ జయంతిని పురస్కరిం చుకోని ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించా రు. శుక్రవారం హమాలీవాడలోని అర్బన్ పీ హెచ్ సి లో నిర్వహిం చిన కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనుషా సతీ ష్ ముఖ్య అథితిగాహాజర య్యారు. ఈ సందర్భంగా మ్యూల్ హానెమన్ చిత్రపటానికి పూజలు చేసి జ్యోతి ప్రజ్వ లనతో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం హోమియో, యూనని, అయూష్ వైద్య విభాగాల్లో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పురాతన వైద్యాన్ని అలవర్చు కోవాలన్నారు. కరోనా సమ యంలో మన ఇండ్ల వాడిన ప్రకృతి వైద్యమే దీనికి నిదర్శమని గుర్తు చేశారు. హోమి యోపతి వైద్యం ఒక్కసారి ప్రభావం చూపదని శాశ్వ త పరిష్కరం చూపు తోందన్నారు. ఇంగ్లీష్ మందుల కంటే సంప్రదా య వైద్యం అయిన హోమియో, యునాని, అ యూష్ వైపు ప్రజలు మళ్ళాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష్, డీఎంహెచీ డాక్టర్ నరేందర్ రాథోడ్, డి ప్యూటి డీఎంహెచ్ ఓ డాక్టర్ సాధన, మున్సిపల్ వైస్ చైర్మ న్ మహ్మత్ రోహిత్, కౌన్సిలర్లు గంట జీవన్,అయూష్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**జిల్లా పంచాయతీ అధికారి జి. రమేష్**



**సిరికొండ, ఎప్రిల్ 10,( ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం లోని రా యిగూడ గ్రామ పంచాయతీ ని గురువారం సిరికొండ మం డల ఎంపీడీఓ సంతోష్ తో కలిసి జిల్లా పంచాయతీ అధి కారి జి. రమేష్ సందర్శించారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రత మురికి కాలువల నిర్వహణ, తాగునీరు, ఇతర వసతులపై అడిగి తెలుసు కొని పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, గ్రామ పంచా యతీ రికార్డులను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెందూర్ లక్ష్మణ్‌రావు, పంచాయతీ కార్యదర్శి కె.నితా, తదితరులు పాల్గొన్నారు

## కిసాన్ హైబ్రిడ్ సీడ్స్ గురించి రైతుల కు అవగాహన




**దిలావర్ పూర్, ఏప్రిల్ (10) ప్రజా జ్యోతి** ఈ రోజు నిర్మల్ జిల్ల దిలవర్ పూర్ గ్రామంలో కిసాన్ హైబ్రిడ్ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో అనిల్ అనే రైతు వ్యవసాయ క్షేత్రశీ లో కిసాన్ సీడ్స్ వారి డోబులు గోల్డ్ 99, మరియు కిసాన్ అర్జున్,మొక్క జొన్న వంగడం పైన రైతులకు అవగాహన సందస్సు నిర్వహించడం జరిగింది మరియు కిషన్ మొక్క జొన్న వేసిన ప్రతి రైతు ను పిలిచి సీడ్స్ ఎలా వున్నాయి దిగుబడి ఎలా వచ్చింది అని స్వయానా రైతు తోనే మాట్లాడారు .అప్పుడు రైతు లు మాకు ఈ కిషన్ సీడ్స్ అనేవి ఎప్పుడు కుడా నష్టం కలిగించలేద ని 35 నుండి 40 క్వింటాళ్ల కు తక్కువ ఎప్పుడు రాలేదని చెప్పారు ఈ సీడ్స్ వల్ల మాకు పంట ఎక్కువ దిగుబడి రావడం తో రైతులు సంతోషం వ్యక్తం చేశారు .కొన్ని సంవత్సరాల నుండి ఈ సీడ్స్ వేసినా రైతులకు శాలువాతో సన్మానం చేసి వాటర్ క్యాన్ బహుమతిగా ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో కంపెని అధికారులు, కె. సురేందర్ రెడ్డి, కె శశికుమార్, ఎన్. మహేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## కిసాన్ హైబ్రిడ్ సీడ్స్ గురించి రైతులకు అవగాహన




**దిలావర్ పూర్, ఏప్రిల్ 10, ( ప్రజా జ్యోతి).**ఈ రోజు నిర్మల్ జిల్ల దిలవర్ పూర్ గ్రామంలో కిసాన్ హైబ్రిడ్ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో అనిల్ అనే రైతు వ్యవసాయ క్షేత్రశీ లో కిసాన్ సీడ్స్ వారి డోబులు గోల్డ్ 99, మరియు కిసాన్ అర్జున్,మొక్క జొన్న వంగడం పైన రైతులకు అవగాహన సందస్సు నిర్వహించడం జరిగింది మరియు కిషన్ మొక్క జొన్న వేసిన ప్రతి రైతు ను పిలిచి సీడ్స్ ఎలా వున్నాయి దిగుబడి ఎలా వచ్చింది అని స్వయానా రైతు తోనే మాట్లాడారు .అప్పుడు రైతు లు మాకు ఈ కిషన్ సీడ్స్ అనేవి ఎప్పుడు కుడా నష్టం కలిగించలేద ని 35 నుండి 40 క్వింటాళ్ల కు తక్కువ ఎప్పుడు రాలేదని చెప్పారు ఈ సీడ్స్ వల్ల మాకు పంట ఎక్కువ దిగుబడి రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.కొన్ని సంవత్స రాల నుండి ఈ సీడ్స్ వేసినా రైతులకు శాలువాతో సన్మానం చేసి వాటర్ క్యాన్ బహుమతిగా ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో కంపెని అధికారులు, కె. సురేందర్ రెడ్డి, కె శశికుమార్, ఎన్. మహేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# రెబ్బెన పీహెచ్‌సీను సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేయాలి

-- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



**మంచిర్యాల, 10, ఏప్రిల్ (ప్రజాజ్యోతి ):**రెబ్బెన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)గా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ దేవిడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెబ్బెన మండలంలోని 24 గ్రామ పంచాయతీలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కలిపి సుమారు లక్ష మందికి పైగా ప్రజలు వైద్య సేవల కోసం ఈ పీహెచ్‌సీపై ఆధారపడుతున్నారని తెలిపారు. జాతీయ రహదారి పక్కన ఉన్నందున రోడ్డు ప్రమాద బాధితులు ఎక్కువగా ఇక్కడికి చేరుకుంటున్నప్పటికీ, అత్యవసర వైద్య సదుపాయాల లేమితో సకాలంలో చికిత్స అందక ప్రాణ నష్టాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రసవాలు, పాము-తేలు కాట్ల వంటి అత్యవసర కేసుల్లో కూడా సరైన వైద్యం అందడం లేదని, సమీపంలో సీహెచ్‌సీ లేకపోవడంతో ఆసిఫాబాద్‌కు 30 కి.మీ, మంచిర్యాలకు 70 కి.మీ దూరం వెళ్లాల్సి వస్తోందన్నారు. దీంతో 'గోల్డెన్ అవర్'లో చికిత్స అందకపోవడం, ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించడంతో పేద ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందని చెప్పారు. ఐపిహెచ్ఎస్ నిబంధనల ప్రకారం గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో ప్రతి 50 వేల జనాభాకు ఒక సీహెచ్‌సీ ఉండాలని, రెబ్బెన మండలం అలాంటి ప్రాంతానికి చెందిందని గుర్తుచేశారు. అందువల్ల రెబ్బెన పీహెచ్‌సీను వెంటనే సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేసి, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, పీడియాట్రిక్స్, అనస్థీషియా నిపుణుల నియామకంతో పాటు 30 పడకలు, ఆపరేషన్ థియేటర్, ఎక్స్-రే, బ్లడ్ స్టోరేజ్ యూనిట్, 24 గంటల ల్యాబ్, అంబులెన్స్ సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరి చిరంజీవి, నాయకులు బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

# 12వ వేతన బోర్డు ఏర్పాటు కోసం దేశవ్యాప్తంగా ఆందోళనలు

ఏబీకేఎంఎస్--బీఎంఎస్ పిలుపు




**మంచిర్యాల, 10 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ఒడిశా రాష్ట్రంలోని తాల్చేర్--అంగుల్ ప్రాంతాల్లో ఏప్రిల్ 9, 10 తేదీలలో జరిగిన 113వ అఖిల భారత ఖదాన్ మజ్దూర్ సంఘ్ (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) వర్కింగ్ కమిటీ సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో బీఎంఎస్ జాతీయ నాయకుడు, బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జ్ శ్రీ కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బొగ్గు పరిశ్రమలో యాజమాన్యం కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కోల్ ఇండియా యాజమాన్యం కార్మికులకు వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. అధికారులకు వేతన సవరణను 01-01-2027 నుండి అమలు చేయాల్సి ఉండగా, దాన్ని ముందుగానే అమలు చేయడానికి ప్రయత్నించిందని ఆరోపించారు. 11వ వేతన బోర్డు జేబీసీసీఐ ఒప్పందంలో కార్మికులకు ఏ1 గ్రేడ్‌లలో వేతనం అధికారుల కంటే ఎక్కువగా ఉందనే కారణంతో వేతన సవరణను అడ్డుకునేందుకు హైకోర్టులో కేసులు వేశారని తెలిపారు. ఆ ప్రయత్నం విఫలమైన తర్వాత డిపిఈ మార్గదర్శకాలను సాకుగా చూపిస్తూ ఇతర పబ్లిక్ సెక్టార్ సంస్థలతో అధికారుల జీతాలను పోల్చి హైకోర్టు ద్వారా ఆదేశాలు పొందినట్లు వివరించారు. అయితే ఆ ఆదేశాలను పూర్తిగా అధ్యయనం చేయకుండా 2017 నుండి అమలు చేసిన వేతన సవరణను పరిగణలోకి తీసుకోవడం వల్ల సుమారు రూ. 3500 కోట్ల అదనపు భారం కోల్ ఇండియాపై పడుతుందని చెప్పారు. ఇక కార్మికుల సంక్షేమ పథకాలు, సెలవులు (ప్లే డేలు), పబ్లిక్ హాలిడేలు తగ్గించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. కార్మికుల వేతన సవరణ సమయంలో ఆర్థిక పరిస్థితులపై వివరణలు ఇస్తున్న యాజమాన్యం, అధికారుల విషయంలో మాత్రం ఉదారంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు. ఈ సమావేశంలో 1, జులై, 2026 నుంచి కోల్ ఇండియా, సింగరేణి బొగ్గు గని కార్మికులకు 12వ వేతన సవరణ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అయితే 12వ వేతన బోర్డు జేబీసీసీఐ ఏర్పాటు కోసం ఇప్పటివరకు నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంపై ఏబీకేఎంఎస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. దీనిపై ఒత్తిడి తీసుకురావడానికి దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లో గేట్/పిట్ మీటింగ్‌లు, కార్యాలయ స్థాయిలో ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటాలి పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆగస్టు 28న బీఎంఎస్ కార్యకర్తలు సమాజ సహకారంతో విస్తృతంగా మొక్కలను నాటాలని తీర్మానించారు. ఈ సమావేశానికి సంజయ్ కుమార్ చౌధరి అధ్యక్షత వహించగా, సుజీత్ సింగ్ (ప్రధాన కార్యదర్శి, ఏబీకేఎంఎస్) సమావేశాన్ని నిర్వహించారు. సింగరేణి నుంచి శ్రీ పి. మాధవ నాయక్ (కార్యదర్శి, ఏబీకేఎంఎస్), శ్రీ పులి రాజా రెడ్డి (కార్యవర్గ సభ్యుడు), ఎం. రమాకాంత్ (పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఒ ఏబీకేఎంఎస్ కార్యవర్గ సభ్యుడు) తదితరులు పాల్గొన్నారు.

## చేడ్వాయి అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పాక్వాడ్

పాల్గొన్న సర్పంచ్ చౌదరి శ్రీనివాస్

**ఏప్రిల్ 10, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమరం భీం ఆసిఫాబాద్ సిర్పూర్ (టి) నియోజక వర్గంలోని పెంచికల్ పేట్ మండలం,చేడ్వాయి గ్రామ పంచాయతీ పరిధి లోనీ అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన పోషన్ పాక్వాడ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ చౌదరి శ్రీనివాస్ ఈ సందర్భంగా డాక్టర్ కీర్తి మాట్లాడుతూ. అంగన్వాడీ కేంద్రం లోనీ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ఏ విధమైన పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారం పై అవగాహన కల్పించారు. ఈ అవగా హన సమావేశం సందర్భంగా అంగన్వాడీ కేంద్రం నుండి అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిరే నానాజీ, జ్యోతి ఉపాధ్యా యులు,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో మొదటగా నిర్వహించే ప్రథమ చికిత్స ఫస్ట్ ఎయిడ్

ఎస్ఆర్పీ 1 భూగర్భ గనిలో ఇంటర్ ఏరియా ఫస్ట్ ఎయిడ్ పోటీలు





**మంచిర్యాల, 10, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** అత్యవసర పరిస్థితుల్లో మొదటగా నిర్వహించే ప్రథమ చికిత్సను ఫస్ట్ ఎయిడ్ అని సిం గరేణి అధికారులు తెలిపారు. 56వ సేఫ్టీ ఫోర్ట్‌నైట్ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ 1 భూగర్భ గనిలో ఇంటర్ ఏరియా ఫస్ట్ ఎయిడ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కన్వీనర్ విజయ్ కుమార్ (డీజీఎం ఎస్ఎంటీసీ), డాక్టర్ లోకనాథ్ రెడ్డి (మెడికల్ సూపరింటెండెంట్ ఆర్కే-8 డిస్పెన్సరీ), సాంబశివుడు (సీనియర్ మైనింగ్ సర్దార్ ఆర్కేఎన్టీ) ఆధ్వర్యంలో నిర్వహించారు. పని ప్రదేశాల్లో ఎవరైనా ప్రమాదాలకు గురైనప్పుడు అత్యవసర పరిస్థితుల్లో ముందుగా ఇవ్వాల్సిన ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఫస్ట్ ఎయిడ్‌పై కనీస అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. సరైన విధంగా ప్రథమ చికిత్స అందిస్తే ప్రమాద తీవ్రత తగ్గడమే కాకుండా ప్రాణాలను కూడా కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నా రు. వేసవి కాలంలో ఎండల నుంచి రక్షించుకోవడానికి నీరు, మజ్జిగ, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని, ధూమపానం మరియు మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రకృతికి విరుద్ధంగా జరిగే మైనింగ్ పనుల్లో ఉద్యోగుల ఆరోగ్యమే యాజమాన్యం ప్రధాన ధ్యేయమని ఎస్ఆర్పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేసవి నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని గని మేనేజర్ ఆత్మారాం సహాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, గని మేనేజర్ ఆత్మారాం సహాని, గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోతుకూరి కొమురయ్య, పిట్ సెక్రటరీ దాడి రాజయ్య, రక్షణ అధికారి గోవింద చంద్ర ముర్ము, సంక్షేమ అధికారి అరుణ్ తేజ, కన్వీనర్ విజయ్ కుమార్ (డీజీఎం ఎస్ఎంటీసీ), డాక్టర్ లోకనాథ్ రెడ్డి (మెడికల్ సూపరింటెండెంట్ ఆర్కే-8 డిస్పెన్సరీ), సాంబశివుడు (సీనియర్ మైనింగ్ సర్దార్ ఆర్కేఎన్టీ), మైన్ సేఫ్టీ కమిటీ సభ్యులు, అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## అప్పేపెల్లి పంచాయతీలో ఎంపీవో మౌనిక సందర్శన నాణ్యతపై రాజీ వద్దు.. భవనాల నిర్మాణం వేగవంతం చేయాలి

: ఎంపీవో



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ మండలం లోని అప్పేపెల్లి గ్రామ పంచాయతీలో ఎంపీవో మౌనిక పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ బసవయ్య వాసుదేవన్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలోని జీపీ భవనం, స్వయం సహాయక సంఘాల భవనాలను ఎంపీవో పరిశీలించారు. భవనాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడకూడదని సూచించారు. అలాగే అందుబాటులో ఉన్న సౌకర్యాలపై సమగ్రంగా ఆరా తీశారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు, రికార్డుల నిర్వహణపై సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయత్ కార్యదర్శిని ప్రశ్నించి వివరాలు సేకరించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలపై ఎంపీవో సంతృప్తి వ్యక్తం చేశారు. సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఎంపీవో సూచనల మేరకు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని గ్రామ పంచాయతీ అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ కార్యదర్శి సాయి చంద్ర, వార్డు సభ్యులు సిహెచ్ వెంకటేష్, కోటా శర్మ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ విద్యాభ్యాసంలో మరింత ప్రతిభ కనబరచాలి

పాఠశాల ప్రిన్సిపాల్ అయూబ్

ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు





**మంచిర్యాల, 10,ఏప్రిల్ ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల లోని లక్ష్మీనగర్ శాఖకు చెందిన శ్రీ చైతన్య పాఠశాలలో 1వ తరగతి మరియు 6వ తరగతిలోకి ప్రవేశిస్తున్న విద్యార్థుల కోసం శుక్రవారం ఘనంగా స్నాతకోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రమోట్ అయిన చిన్నారులకు స్నాతకోత్సవం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అయూబ్ మాట్లాడుతూ, ప్రమోట్ అయిన విద్యార్థులందరినీ అభినందించి, వారి భవిష్యత్ విద్యాభ్యాసంలో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో నృత్య ప్రదర్శనలతో హాజరైన వారిని అలరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్లు జయశ్రీ, రోజా రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- ఎంపీవో శ్రీపతి బాపురావు



**జైపూర్ (ఏప్రిల్ 10) ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని నర్వ గ్రామ పంచాయతీని ఎంపీవో శ్రీపతి బాపురావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి పలు అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. గ్రామంలో తలెత్తుతున్న తాగునీటి సమస్యలపై ప్రత్యేకంగా ఆరా తీసిన ఎంపీవో, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, మంజూరైన ఇళ్ల నిర్మాణాన్ని ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులను కూడా పరిశీలించిన పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సర్పంచ్ ఆగిడి స్రవంతి లింగన్న, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ఆర్పీ 3 ఫస్ట్ ఇంటర్ ఏరియా ఫస్ట్ ఎయిడ్ కాంపిటీషన్



**మంచిర్యాల, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ 3 భూగర్భ గనిలో ఇంటర్ ఏరియా ఫస్ట్ ఎయిడ్ కాంపి నిర్వహించారు. కన్వీనర్ విజయ్ కుమార్ (డీజీఎం ఎస్ఎమ్‌టీసీ), డాక్టర్ లోక్నాథ్ రెడ్డి (మెడికల్ సూపరిండెంట్ ఆర్కే-8 డిస్పెన్సరీ), సాంబశివుడు (సీనియర్ మైనింగ్ సర్దార్ ఆర్కేఎన్‌టి) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పని ప్రదేశాల్లో ఎవరైనా ప్రమాదాలకు గురైతే అత్యవసర పరిస్థితుల్లో మొదటగా అందించే ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఫస్ట్ ఎయిడ్‌పై కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. సమయానికి సరైన ప్రథమ చికిత్స అందిస్తే ప్రమాద తీవ్రత తగ్గడంతో పాటు ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఎక్కువగా నీరు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలని, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు. ఎండల సమయంలో ఇంటి నుంచి గనికి, గని నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఎస్ఆర్పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్ అన్నారు. ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, గని మేనేజర్ వెంకట్ రావు, రక్షణ అధికారి మహేందర్, సంక్షేమ అధికారి వెంకన్న, వెంటిలేషన్ ఆఫీసర్ అరుణ్ కుమార్, కన్వీనర్ విజయ్ కుమార్, డాక్టర్ లోక్నాథ్ రెడ్డి, సాంబశివుడు, పిట్ సెక్రటరీ మురళీ చౌదరి, మైన్ సేఫ్టీ కమిటీ సభ్యులు, అధికారులు, సూపర్వైజర్లు, మైనింగ్ సిబ్బంది మరియు ఉద్యోగులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాన్ని సదర్శించి, మహిళలకు పౌష్టికాహారం పంపిణీ చేసిన సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్



**ఏప్రిల్ 10, సిర్పూర్ (టి)నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గం లోని పెంచికల్పేట్ మండలం బొంబాయిగూడ గ్రామంలో ఉన్న ఆదర్శ అంగన్వాడీ కేంద్రాన్ని సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ సందర్శించి, మహిళలకు మహిళలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాష్ మాట్లాడుతూ. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న పౌష్టికాహారం సకాలంలో పిల్లలకు,మహిళలకు, కిశోర బాలికలకు అందించాలని కోరారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యత విలువలతో కూడిన రుచికరమైన భోజనం అందించాలని అన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడీ టీచర్ కు సూచించారు.

## నేరాల నియంత్రణకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్



**మంచిర్యాల, 10,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** నేరాల నియంత్రణలో భాగంగా మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ పోలీసుల ఆధ్వర్యంలో సోనియా నగర్, శ్యామ్ నగర్ ప్రాంతాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ను శుక్రవారంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్ హాజరయ్యారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆకస్మికంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. రవీందర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రకాష్ మాట్లాడుతూ వేసవి సెలవుల సమయంలో ప్రజలు ఊర్లకు వెళ్తున్న నేపథ్యంలో ఇంటికి తాళం వేసి వెళ్లాలని సూచించారు. విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి డివిజన్‌లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాల నియంత్రణకు తోడ్పడవచ్చని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించిన వాహనదారులు ఇతరులకు ఆదర్శంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలు లేని 60 వాహనాలకు, 7 ఆటోలకు జరిమానాలు విధించినట్లు తెలిపారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీసీసీ నస్పూర్ ఎస్ఐ ఎం. ప్రశాంత్, హాజీపూర్, శ్రీరాంపూర్ ఉమెన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, సీసీసీ నస్పూర్ పోలీసు సిబ్బంది మరియు సోనియా నగర్, శ్యామ్ నగర్ ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు టీఎన్జీవో సంఘీభావం



**మంచిర్యాల, 10, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు టీఎన్జీవో సంఘం నాయకులు శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ గడి యారం శ్రీహరి ఆధ్వర్యంలో సమ్మె శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న దాదాపు 300 మంది ఉద్యో గులు జిల్లాలో, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 19 వేల 700 మంది ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు న్యాయమైనవ న్నారు. వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరవధిక సమ్మెలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు, మంచిర్యాల జిల్లా యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే విద్యుత్ శాఖ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు.

## మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీ లో భాగంగా

**అక్రమంగా ఆటోలో తరలిస్తున్న నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం, సీజ్**

**నిషేధిత సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం రవా ణాపై కఠిన చట్టరీత్యా చర్యలుతీసుకుంటాం:**

**పర్యావరణ ఇంజనీర్ డి. ప్రణీల్ కుమార్:**



**ఏప్రిల్ 10, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని లారీ చౌరస్తా ప్రాంతంలో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న నిషేధిత ప్లాస్టిక్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో ఈ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పర్యావరణ ఇంజనీర్ డి. ప్రణీల్ కుమార్ నేతృత్వంలో తనిఖీలు నిర్వహించి, ఆటోలో తరలిస్తున్న ప్లాస్టిక్‌ను సీజ్ చేశారు. నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం మరియు రవాణాపై కఠిన చట్టరీత్యా తీసుకోవడం జరుగుతుందని పర్యావరణ ఇంజనీర్ డి. ప్రణీల్ కుమార్ తెలిపారు. అనంతరంవారుమాట్లాడుతూ... నిషేధిత సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియో గించిన, అక్రమ రవాణా చేసిన, కఠిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 4 నెలలు వయస్సు పై బడిన పశువులకు గేదెలకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

**పాల్గొన్న సర్పంచ్ లోచన గౌడ్**



**ఏప్రిల్ 10, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గం పెంచికల్పేట్ మండల కేంద్రంలోని కమ్మర్గావ్, నందిగాం గ్రామాలలో ఉన్న నాలుగు నెలల వయసు పైబడిన పశువులకు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరి గిందని పశు వైద్యాధికారి డాక్టర్ రాకేష్ తెలిపారు. అనంత వారు మాట్లాడుతూ. గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమానికి ఆ గ్రామ సర్పంచ్ సులోచన గౌడ్ పాల్గొన్నారని వైద్యాధికారి డాక్టర్ రాకేష్ తెలిపారు. వారితో కలిసి నందిగాం, కమ్మర్గావ్ గ్రామాలలో పశువులకు,గేదెలకు గాలి అంటూ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధునయ్య, బాపు, భాస్కర్ గౌడ్ రైతులు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భగ్గుమంటున్న సూర్యుడు రక్షణ చర్యలు చేపట్టని సింగరేణి యాజమాన్యం



**మంచిర్యాల, 10,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సింగరేణి వ్యాప్తంగా కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నప్పటికీ, యాజమాన్యం సరైన రక్షణ చర్యలు చేపట్టడం లేదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు తీవ్రంగా విమర్శించారు. వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసినప్పటికీ, కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని వారు అ న్నారు.సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల్లో (ఓసీలు) మొదటి, రెండవ బదిలీల సమయాలను వెంటనే మార్పు చేయాలని, అలాగే కార్మికుల కోసం విశ్రాంతి షెల్టర్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉన్న ఎస్ అండ్ పి సి షెల్టర్లను మరమ్మతులు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా, ఉపరితల విభాగంలో మరియు ఓసీలలో పనిచేస్తున్న కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు, తాగునీటి కేన్లు తక్షణమే అందుబాటులో ఉంచాలని, అన్ని గనుల్లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సరఫరా చేయాలని సూచించారు. వేసవి తీవ్రత నుంచి కార్మికులను రక్షించేందుకు వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని సంఘం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు బండి రమేష్, కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి గద్దం మహిపాల్ రెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు వెంకటరెడ్డి, ఎండి లాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికుల సమ్మె 3వ రోజు కొనసాగింపు

**సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు**

**ప్రభుత్వ నిర్లక్ష్యంపై స్వామి యాదవ్ ఆగ్రహం**

**రెండు రకాల సర్వీస్ రూల్స్‌పై వివక్ష ఆరోపణలు**

**కన్వర్షన్, కనీస వేతనాల అమలు చేయాలని డిమాండ్**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్ఈ కార్యాలయం ఎదుట టీవీఏఈ జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విద్యుత్ ఆర్టిజన్ల నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరుకుంది. సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటించింది సమ్మె శిబిరాన్ని సందర్శించిన తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి యాదవ్ మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికుల పట్ల ప్రభుత్వం, విద్యుత్ సంస్థల యాజమాన్యం నిర్లక్ష్యం సరికాదన్నారు. రెండు రకాల సర్వీస్ రూల్స్ అమలు చేస్తూ వివక్ష చూపడం దారుణమని విమర్శించారు. అర్హత కలిగిన కార్మికులకు వెంటనే కన్వర్షన్ ఇవ్వాలని, అన్‌మ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. జీఓ 11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. కార్మికుల డిమాండ్లు పరిష్కరించే వరకు సీఐటీయూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న మంచిర్యాలకు కేటీఆర్

**జిల్లా బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొననున్న కేటీఆర్**

**కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలి-పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ విప్ బాల్క సుమన్**



**మంచిర్యాల, 10 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 12న మంచిర్యాల జిల్లాలో పర్యటించ నున్నారు. ఈ మేర కు మాజీ విప్, జి ల్లా పార్టీ అధ్యక్షుడు బాల్క సుమన్ హైదరాబాద్‌లో కేటీఆర్‌ను కలిసి ఆహ్వానించారు. దీనితో కేటీఆర్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఆదివారం ఉదయం 11 గంటలకు మంచి ర్యాల జిల్లా నస్పూర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో జరిగే కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొనను న్నారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు. అనంతరం అధికార కాంగ్రెస్ అరాచకాలను ఎదురొడ్డి గెలిచిన క్యాతనపల్లి మున్సిపాలిటీ నూతన పాలక మండలి సభ్యులను కేటీఆర్ సన్మానించనున్నారు. సమావేశం అనంతరం ఎంఎన్ఆర్ గార్డెన్‌లో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కూతురి వివాహానికి హాజరై నూతన దంపతుల ను ఆశీర్వదిస్తారు. అక్కడి నుంచి క్యాతనపల్లిలోని మాజీ విప్ బాల్క సుమన్ నివాసానికి చేరుకుని వివిధ సంఘాల నేతలతో సమావేశ మవుతారు. అనంతరం మీడియాతో ఇంటరాక్షన్ నిర్వహించనున్నారు. కేటీఆర్ పర్యటనకు భారీగా హాజరు కావాలి అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# చిన్నారుల మెదడు వికాసానికి పోషకాహారం అవసరం



**దండేపల్లి ఏప్రిల్10(ప్రజాజ్యోతి):** మండలంలోని కన్నెపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం '8వ పోషణ పక్వాడ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. శిశువుల మెదడు వికాసానికి తొలి ఏళ్లలో పోషకాహారం అందించడం కీలకమన్నారు. స్థానికంగా దొరికే ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని గర్భిణులు, బాలింతలకు సూచించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుంచు నగేష్, ఉపసర్పంచ్ శంకరయ్య, ఏఎన్ఎం విజయలక్ష్మి, టీచర్లు స్వరూప, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# రెబ్బెన మండల పీహెచ్సిని,సిహెచ్సిగా అప్గ్రేడ్ చేయాలి

**అడిషనల్ కలెక్టర్ దేవిడ్ కు వినతి పత్రం సమర్పించిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే,ఉపేందర్**



**ఏప్రిల్ 10, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని(పీహెచ్సి) కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్సి)గా అప్గ్రేడ్ చేయాలని కోరుతూ జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ రెబ్బెన మండలంలో 24 గ్రామ పంచాయతీలతో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలు కలిపి సుమారు లక్ష మంది వైద్యం కోసం రెబ్బెన పీహెచ్సి పై ఆధార పడుతున్నారని తెలిపారు.రెబ్బెన పీహెచ్ సి జాతీయ రహదారి పక్కన ఉండటం వలన రోడ్డు ప్రమాద బాధితులు ఎక్కువగా ఇక్కడికే వస్తున్నారని, కానీ పీహెచ్ సి లో అత్యవసర వైద్య సౌకర్యాలు లేకపోవడంతో సకాలంలో చికిత్స అందక మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రసవాలు, పాము-తేలు కాటు కేసుల్లో కూడా సరైన వైద్యం అందడం లేదని, సమీపంలో సిహె చ్చి లేక పోవడంతో ఆసిఫాబాద్ 30 కి.మీ, మంచిర్యాల 70 కి. మీ దూరం వెళ్లాల్సి వస్తుందని అన్నారు. దీనివల్ల 'గోల్డెన్ అవర్' లో చికిత్స అందకపోవడం, మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి పేద ప్రజలు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని అన్నారు.ఐపిహెచ్ఎస్ నిబంధనల ప్రకారం గిరిజన, వెనుక బడిన ప్రాంతాల్లో 50,000 జనాభాకు ఒక సి హెచ్ సి ఉండాలని రెబ్బెన మండలం వెనుకబడిన గిరిజన ప్రాంతమని తెలిపారు. వెంటనే రెబ్బెన పీహెచ్సిని, సిహెచ్సి గా అప్గ్రేడ్ చేసి, జనరల్ మెడిసిన్,గైనకాలజీ, పీడియాట్రిక్స్, అనస్థీషియా స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు 30 పడకలు,ఆపరేషన్ థియేటర్, ఎక్స్-రే, బ్లడ్ స్టోరేజ్ యూనిట్, 24 గంటల ల్యాబ్ అదే విధంగా అంబులెన్స్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ కు కోరారు.ఈ కార్యక్రమంలోఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరిచిరంజీవి నాయకులు బాలేష్ పాల్గొన్నారు.

# సవాతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఫేజ్-2లో భాగంగా సవాతి గ్రామంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో మధుమేహం, బీపీ, క్షయ, హెపటైటిస్ బి, సి పరీక్షలు నిర్వహించారు. అలాగే 14--15 ఏళ్ల బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ పై అవగాహన కల్పించారు. ఎండాకాల జాగ్రత్తలపై కూడా ప్రజలకు సూచనలు ఇచ్చారు. మొత్తం 45 మందిని పరీక్షించి, 29 మందికి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సర్పంచ్ సోయం చంపబాయి, మాజీ సర్పంచ్ సోయం భీంరావ్, కార్యదర్శి మల్లేష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖాళీ ప్లాట్లలో చెత్త వేస్తే జరిమానా రాజంపేట పంచాయతీ హెచ్చరిక



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** ఖాళీ ప్లాట్లలో చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని రాజంపేట గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు హెచ్చరించారు. 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా ఓల్డ్ రాజంపేట, సాయి నివాద గల్లీలో పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్ బుర్రా పోచయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గులాం జావిద్, కిషోర్, లావణ్య పాల్గొన్నారు. ఖాళీ ప్లాట్లలో చెత్త వేయడం వల్ల అపరిశుభ్రత పెరుగుతుందని, ఇకపై జరిమానాలు విధిస్తామని వారు స్పష్టం చేశారు.దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని పేర్కొంటూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జన్నారం ఎస్.ఐ గా ఉదయ్ కిరణ్



**జన్నారం,ఏప్రిల్10 (ప్రజాజ్యోతి)** జన్నారం ఎస్.ఐ గా గడ్డం ఉదయ్ కిరణ్ ను నియమిస్తున్నట్లు రామగుండం కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆసిఫాబాద్ టౌన్ ఎస్.ఐ గా బాధ్యతలు నిర్వర్తించిన గడ్డం ఉదయ్ కిరణ్ జన్నారం ఎస్.ఐగా శనివారం బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో పని చేసిన ఎస్.ఐ అనూష వి.ఆర్ గా రామగుండం కమిషనరేట్ కి బదిలీపై వెళ్లగా ఆమె స్థానంలో గడ్డం ఉదయ్ కిరణ్ భాధ్యతలు చేపట్టనున్నారు

# జన్నారం మండల తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన బక్కయ్య



**జన్నారం,ఏప్రిల్10(ప్రజాజ్యోతి)** జన్నారం మండల నూతన తహశీల్దార్ గా జి.బక్కయ్య శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు పనిచేసిన రాజమనోహర్ రెడ్డి పదవీ విరమణ పొందడంతో,తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న నెరేళ్ల రామ్మోహన్ ఇంచార్జి తహశీల్దార్ గా ఇన్ని రోజులు బాధ్యతలు చేపట్టారు.ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండలంలో బాధ్యతలు నిర్వహించిన బక్కయ్య బదిలీపై జన్నారం మండలానికి తహశీల్దార్ గా వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ బక్కయ్య మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.నూతన తహశీల్దార్ బక్కయ్య కు రెవెన్యూ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు

# వాంకిడి మండలంలో కాంగ్రెస్ నాయకుల సమావేశం సీనియర్ నేతల అసంతృప్తి వ్యక్తం




**ఆసిఫాబాద్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీనియర్ నాయకులు పార్టీ వ్యవహారాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి నిస్వార్థంగా సేవలందిస్తున్న సీనియర్ నాయకులను పక్కన పెట్టి, బీఆర్ఎస్, బీజేపీ నుంచి వచ్చిన వారికి కాంగ్రెస్ పార్టీలో బీఎల్ఏ అవకాశాలు కల్పించడం సరైన నిర్ణయం కాదని వారు అభిప్రాయపడ్డారు.బాధ్యతల పంపిణీలో పారదర్శకత లేకపోవడంపై కూడా వారు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పట్ల నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా కొత్తగా వచ్చిన వారికి అవకాశాలు ఇవ్వడం వల్ల పార్టీ బలహీనపడే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు.గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న సీనియర్ నాయకుల అభిప్రాయాలను గౌరవించి, వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంలో పార్టీ ఉన్నత నాయకత్వం తక్షణమే స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఉప సర్పంచ్ జీవన్, దోకొండ మహేష్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు గణేష్, టౌన్ అధ్యక్షుడు అనిల్ మందోకర్, సీనియర్ నాయకులు శివాజీ, కాంగ్రెస్ నాయకులు ఉప్పల కృష్ణ, జాడి, యువ నాయకులు సునీల్, ఉప్రే, జాడి సోమ మాజీ ఎంపీటీసీ ఉష, పేంటు ధర్మ, జాడి రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే శారీరక మానసిక ఆరోగ్యం సాధ్యం





## జిల్లా కలెక్టర్ కె. హరిత

**ఆసిఫాబాద్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా జయించవచ్చని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శుక్రవారం "యోగ ఫర్ వన్ ఎర్త్ -- వన్ హెల్త్" నినాదంతో జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యలకు యోగా సమగ్ర పరిష్కారమని పేర్కొన్నారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, ఆరోగ్యకరమైన జీవన విధానమని తెలిపారు. దీన్ని ప్రతి రోజూ ఆచరించడం ద్వారా శరీరానికి దృఢత్వం, మనసుకు ప్రశాంతత లభిస్తాయని చెప్పారు. యోగా ద్వారా రోగని రోధక శక్తి పెరగడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపడ తాయని అన్నారు. మానసిక ప్రశాంతత పెరగడం వల్ల వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా సానుకూల ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. జిల్లాలో యోగా పట్ల అవగాహన పెంపొందించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చిన్న వయస్సు నుంచే యోగా అలవాటు చేయడం అవసరమని సూచించారు. యోగా సాధనతో విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, మానసిక స్థిరత్వం పెరుగుతాయని చెప్పారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఉదయం పాఠాలు ప్రారంభానికి ముందు యోగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు, రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు, డీఆర్‌డీఓ దత్తారావు, వైద్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# రహదారి ప్రమాదాల నివారణకు సమన్వయ చర్యలు తీసుకోవాలి




## -- జిల్లా కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లాలో రహదారి ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్పీ నీతికాపంత్, అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావు కలెక్టర్‌తో కలిసి పాల్గొన్నారు. రెవెన్యూ, పోలీస్, రవాణా, రహదారి భవనాలు, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, జాతీయ రహదారులు, విద్యా, వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరిత మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాలు నివారించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న గ్రామాల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం, సర్వీస్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు, సైడ్ డ్రైన్లు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పెట్రోలింగ్ వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు రహదారులకు అడ్డంగా ఉన్న స్తంభాలు, వేలాడే తీగలను సరిచేయడంతో పాటు రహదారి పక్కన ఉన్న స్తంభాలకు రేడియం స్టిక్కర్లు అంటించాలని కలెక్టర్ ఆదేశించారు. రవాణా శాఖ అధికారులు వాహనాలు, ముఖ్యంగా స్కూల్ బస్సులపై కఠిన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. రహదారి భవనాలు, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ శాఖలు రహదారుల మరమ్మతులు, వంతెనల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రుల ను సమీప ఆసుపత్రికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో వాహనాల రద్దీ తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్, మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రహదారి నియమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ దత్తారావు, రవాణా శాఖ అధికారి రామచందర్, డీపీఓ భిక్షపతి, ఎస్‌ఈ విద్యుత్ శాఖ ఉత్తం జాడే, పీఆర్ ఈఈ ధర్మేందర్, విద్య, వైద్య, జాతీయ రహదారి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టిపీపీ పనులపై ఉప విద్యుత్ తనిఖీ అధికారి దృష్టి



**జైపూర్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను తెలంగాణ ప్రభుత్వ ఉప విద్యుత్ తనిఖీ అధికారి ఏ. రాజు శుక్రవారం సందర్శించారు. ప్లాంట్‌కు చేరుకున్న ఆయనకు ఎస్టిపీపీ ఈడీ సిహెచ్. చిరంజీవి పూల మొక్కను అందించి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా జరుగుతున్న ఎలక్ట్రికల్ విభాగ పనులను సమగ్రంగా తనిఖీ చేశారు. పనుల పురోగతి, నాణ్యతపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. మొదటిసారిగా ప్లాంట్‌ను సందర్శించిన ఏ. రాజును ఎస్టిపీపీ అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎం. నరసింహారావు, జీఎం పీసీఎస్, ఓ అండ్ ఎం,ఎం. మదన్మోహన్, డీజీఎం పర్సనల్ డి. కిరణ్ బాబు, ఎస్‌ఈ (ఎలక్ట్రికల్) ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వానికి సంకేతం పూలే... ఏప్రిల్ 11న మందమర్రిలో జయంతి వేడుకలతో చైతన్యం....



**మందమర్రి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** సమాజంలో సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే, 199వ జయంతి వేడుకలను ఏప్రిల్ 11న మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా విభిన్న కార్యక్రమాలతో ఆయన సేవలను స్మరించుకునేందుకు స్థానిక నాయకులు ముందుకు వచ్చారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ మొయ్య రాంబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సోత్కు సుదర్శన్ మాట్లాడుతూ పూలే, ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మహిళల విద్య, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. "పూలే, అంబేద్కర్ ఒక్క వర్గానికే చెందిన వారు కాదు... సమాజం మొత్తం ఎదగాలని కోరుకున్న మహనీయులు" అని వారు స్పష్టం చేశారు. అందుకే ప్రతి వర్గం, ప్రతి వ్యక్తి ఈ జయంతి వేడుకల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జయంతి సందర్భంగా ఏప్రిల్ 11, శనివారం సాయంత్రం 6:30 గంటలకు మందమర్రి మార్కెట్ సెంటర్‌లో పూలే గారి జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన ప్రత్యేక చలనచిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన ద్వారా యువతలో అవగాహన పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండిల్ల శ్రీనివాస్, పాత వీరస్వామి, కనకం రవీందర్, నేరువట్ల శ్రీనివాస్, పల్లె నర్సింగ్, సుందిళ్ల రాజయ్య, అయిందాల సారయ్య, శనిగారపు కుమారస్వామి, మూడారం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా "మట్టి" అక్రమ రవాణా

**నిబంధనలు బేఖాతరు**

**ప్రభుత్వ ఖజానాకు గండి**

**తాండూర్ ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి** మట్టి అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అధికార యంత్రాంగం 'మామూలు'గా వ్యవహరిస్తుండడంతో మట్టి అక్రమార్కులు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా ఉంది. కనీస నిబంధనలు పాటించకున్నా కూడా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ప్రభుత్వ ఖజానాకు లక్షల రూపాయలకు గండిపడుతోంది .

**రైల్వే పేరిట అనుమతులు..**

మండల పరిధిలో కొనసాగుతున్న రైల్వే విస్తరణ పనుల కోసం మట్టి రవాణా చేసుకునేందుకు పొందిన అనుమతులు.. మట్టి అక్రమార్కుల పాలిట వరంగా మారాయి. రైల్వే మూడో లైన్ విస్తరణ కోసం మట్టి సరఫరా అంతంత మాత్రంగానే ఉండగా ప్రైవేటు భూములకు యదేచ్ఛగా రవాణా జరుగుతోంది. ఒక్క లారీ ట్రిప్పుకు 3000 నుంచి 5000 రూపాయల వరకు దండుకోవడం చూస్తుంటే ఈ అక్రమార్జన ఎంత మేర ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రైవేటు ప్లాట్లకు, ప్రైవేటు వెంచర్లకు ఈ మట్టి వందల ట్రిప్పుల మేర తరలిపోతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేవలం పగటిపూట మాత్రమే మట్టి తరలింపు చేయాల్సి ఉండగా అక్రమార్కులు మాత్రం ఈ దందాకు రాత్రి సమయాన్ని ఎంచుకొని తమ దందాను సాఫీగా కొనసాగిస్తున్నారు ఈ దంద యదేచ్ఛగా సాగుతున్న అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది.

**అనుమతులు ఒకచోట.. తవ్వకాలు మరోచోట ..**




రైల్వే విస్తరణ కోసం 10వేల క్యూబిక్ మీటర్ల మట్టి చేరవేసేందుకు మండలంలోని అంకెపెల్లి చెరువు శివారు నుంచి సదరు కాంట్రాక్టర్ అనుమతి తీసుకున్నారు. కానీ అంకపల్లి చెరువు నుండే కాకుండా కిష్టంపేట మేకల వాణి చెరువు, అన్నారం చెరువు తోపాటు బోయపల్లి శివారులోని గుమ్మలకుంట నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. మట్టి తవ్వకాలు కూడా కనీసం నిబంధనలు పాటించకుండా చేపడుతున్నారు. మట్టి తవ్వకాలు చెరువు మత్తడి కి సరిసమానంగా తీయాల్సి ఉండగా ఒకే చోట నుండి లోతుగా మట్టి తీస్తున్నారు. ఇప్పుడు వారి అవసరాల కోసం తీస్తున్న లోతైన గుంతలు రేపు వర్షాకాలంలో ప్రజలకు ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. అయినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు అటువైపు దృష్టి సారించడం లేదని విమర్శలు ఉన్నాయి

**ఆ రెండు శాఖల నిర్లిప్తత**

నీటిపారుదల శాఖ, భూగర్భ శాఖల నిర్లిప్తత మట్టి అక్రమార్కుల పాలిట వరంగా మారుతుంది. కనీస నిబంధనలు పాటించకుండా ఈ దందా కొనసాగిస్తున్న ఈ రెండు శాఖలతో పాటు అటు రెవెన్యూ శాఖ కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం తో అధికార యంత్రాంగం వ్యవహార శైలిపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తుతున్నాయి.




మామూళ్లకు తలొగ్గి స్తబ్దుగా ఉన్నారో .. లేక అధికార బలానికి తలవంచారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మట్టి అక్రమ రవాణా గురించి ఎవరైనా సంబంధిత శాఖ అధికారులకు సమాచారం అందించిన వెంటనే సంబంధిత అధికారు లో లేక సిబ్బంది ఈ సమాచారాన్ని అక్రమార్కులకు చేరవేస్తుండడంతో ఇదంతా అధికార కను సన్నులలోనే నడుస్తుందని అవగతం అవుతోంది. ఈ మట్టి దందా గత కొన్నేళ్లుగా యదేచ్ఛగా కొనసాగుతోంది. అక్రమార్జనకు అలవాటు పడ్డ కొందరు బడా నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఈ దందా ను కొనసాగిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. సంబంధిత అక్రమార్కులకు నియోజకవర్గ ముఖ్య నేత సైతం సహకరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనా అధికార యంత్రాంగం నిర్లక్ష్యం అక్రమార్కుల దోపిడీ వరం కాగా.. ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. దీనికి తోడు చెరువుల్లో ఇష్టారీతిన తీస్తున్న మట్టి వల్ల రైతులకు మేలు చేకూరకపోగా నష్టమే అధికంగా ఉండే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం మేలుకొని అక్రమార్కులకు అడ్డుకట్ట వేసి ఈ దందాను సమూలంగా నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# శాంతిభద్రతల పరిరక్షణకే సీసీ కెమెరాలు: ఎస్సై ఇమ్రాన్ ఖాన్





**నేరడిగొండ ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి** వడ్డూర్ గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభం గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని నెరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం వడ్డూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై ఇమ్రాన్ ఖాన్ మాట్లాడు తూ గ్రామాల్లోకి ప్రవేశించే అపరిచిత వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు,అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ నిఘా కెమెరాలు రక్షణ కవచాల్లా పనిచేస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా నిఘా వ్యవస్థ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీకాంత్, నాయకులు చంద్రశేఖర్, రాములు, పంచాయతీ సెక్రటరీ సద్దాం, వార్డు సభ్యులు సురేష్, లక్ష్మణ్, దేవిసింగ్, ప్రశాంత్, రజలింగ్ నడ్పెన్న, రమణ, రాజేశ్వర్, రాజారెడ్డి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్ వైస్ చైర్‌పర్సన్ అహ్మద్



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి అహ్మద్ స్పష్టం చేశారు. పట్టణంలోని 12వ వార్డులో వారం రోజులుగా చెడిపోయిన వాటర్ మోటార్ కారణంగా తలెత్తిన మంచినీటి సమస్యను కాలనీవాసులు వారి దృష్టికి తీసుకురాగా, శుక్రవారం నూతన మోటార్‌ను ఏర్పాటు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల విన్నపం మేరకు యుద్ధ ప్రాతిపదికన కొత్త మోటార్‌ను మంజూరు చేసి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. వార్డుల అభివృద్ధికి మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించినందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి అహ్మద్‌ను శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆత్రం కృష్ణమ్మ, నాయకులు సల్మాన్ ఖాన్, ఆత్రం భీం భాయ్, నూరి, సుప్రజ, జమీల్ హుస్సేన్, ఆఫ్తాబ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో లో వోల్టేజి విద్యుత్ సమస్య ఉందని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి పరిష్కరించిన పాపన్ పేట్ సర్పంచ్ భుజాడి అనసూర్య



**ఏప్రిల్ 10, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)నియో జకవర్గంలోని బెజ్జూర్ మండల కేంద్రంలో ఉన్న పాపన్ పేట్ గ్రామంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు సర్పంచ్ భుజాడి అనసూర్య దృష్టి కి తీసుకురాగా వెంటనే స్పందించిన సర్పంచ్ భుజాడి అనసూర్య, సుధాకర్ అనుకూలం గా స్పందించి విద్యుత్ శాఖ అధికారుల సహాయ సహకారంతో కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలం పరిధిలోని పాపన్నపేట జీపీ సర్పంచ్ భుజడి అనసూర్య సుధాకరర్ పాపన్ పేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ కాలనీ, భుజాడిలో రెండు డీటీర్స్ లు అమర్చిలో ఓల్టెజ్ సమష్యకు పరిస్కారం చేశారు. కాలనీ వాసులు సర్పంచ్ భుజాడి అనసూర్య సుధాకర్ లకు విద్యుత్ అధికారులకు కృతజ్ఞ తలు తెలిపారు. ఎలాంటి సమస్యనైనా నేరుగా నాదృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తానని సర్పంచ్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో, బెజ్జూర్ మండల,బి ఆర్, ఎస్, పార్టీ యూత్ కన్వీనర్ దుర్గం తిరుపతి వార్డు సభ్యులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# అరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

-- కలెక్టర్ హరిత 13 నుండి 18 వరకు రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలు -- సన్నాహక సమావేశం

గ్రామ సభలతో రహదారి భద్రతపై అవగాహన పెంచాలి -- కలెక్టర్ ఆదేశం పెట్రోల్ బంకుల్లో 'నో హెల్మెట్--నో పెట్రోల్' అమలు చేయాలి

హెల్మెట్ ధరించని వారిని కార్యాలయాల్లోకి అనుమతించకూడదు -- కలెక్టర్

విద్యార్థుల ద్వారా రహదారి భద్రత ప్రచారం -- జిల్లా వ్యాప్తంగా కార్యక్రమం

**ఆసిఫాబాద్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** జిల్లాలో రహదారి భద్రతపై చేపట్టనున్న 'అరైవ్-అలైవ్' కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హరిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 నుండి 18 వరకు నిర్వహించనున్న రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్పీ నితికాపంత్, అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరిత మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించి రహదారి భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించేలా ప్రతిజ్ఞలు నిర్వహించాలని తెలిపారు. అంబేద్కర్ జయంతి రోజున పెద్ద ఎత్తున రహదారి భద్రత ప్రతిజ్ఞలు నిర్వహించాలని, పాఠశాలల్లో విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పెట్రోల్ బంకుల వద్ద 'నో హెల్మెట్--నో పెట్రోల్'



బోర్డులు ఏర్పాటు చేయాలని, హెల్మెట్ లేకుండా పెట్రోల్ ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అలాగే పోలీస్ స్టేషన్లలో ఆటో డ్రైవర్లు, వాహనదారులకు సీపీఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు హెల్మెట్ ధరిస్తేనే కార్యాలయాల్లోకి అనుమతించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం చివరి రోజున హెల్మెట్, సీటుబెల్ట్ ధరించిన వారికి విద్యార్థుల చేత పుష్పగుచ్ఛాలు అందించాలని, లేని వారికి అవగాహన కల్పించాలని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ హరిత ఆదేశించారు.

# ఉపాధి మార్గాలను విస్తరిస్తున్న తెలంగాణ



జర్మనీలో భారత రాయబారితో మంత్రి వివేక్ చర్చలు



**మంచిర్యాల, 10,ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. ఈ దిశగా కార్మిక, ఉపాధి గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి నాయకత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం శుక్రవారం జర్మనీ రాజధాని బెర్లిన్‌లో భారత రాయబారి అజిత్ గుప్తేతో వ్యూహాత్మక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో నైపుణ్య ఆధారిత ఉపాధి అవకాశాలను బలోపేతం చేయడం, యూరప్‌లో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న జర్మనీలో భారతీయుల పాత్రను మరింత విస్తరించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. జర్మనీలో భారతీయుల సంఖ్య ప్రస్తుతం 3.11 లక్షలకు చేరుకోగా, అందులో సుమారు 1.16 లక్షల మంది పన్నుల రూపంలో దేశ ఆర్థిక వ్యవస్థకు సహకరిస్తున్నారని ప్రతినిధి బృందం వెల్లడించింది. ఇది జర్మన్ కార్మిక మార్కెట్‌లో భారత నైపుణ్య వేత్తలపై పెరుగుతున్న డిమాండ్‌ను సూచిస్తోందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా బ్లూ-కాలర్ మరియు నైపుణ్య కార్మికులపై పెరుగుతున్న అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, అభ్యర్థులకు ముందస్తు శిక్షణ (ప్రి-డిపార్చర్ ట్రైనింగ్) అందించడం అత్యవసరమని ఇరు పక్షాలు అభిప్రాయ పడ్డారు . అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్రంలో ఆధునిక ప్రయోగశాలలు, నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి వివేక్ వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కీలక కార్యక్రమాలను రాయబారికి వివరించారు. టెలంగానా ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ (టుమాకామ్ ) ద్వారా నియామకాలు, శిక్షణ, జర్మన్ భాషా ప్రావీణ్యం కల్పించడం జరుగుతోందని తెలిపారు. పీఎం సేతు కార్యక్రమం ద్వారా అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను సులభతరం చేస్తుండగా, మాస్టర్ ట్రైనర్ ప్రోగ్రామ్ ద్వారా భారత శిక్షణ విధానాలు మరియు జర్మన్ పరిశ్రమ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించే ప్రయత్నాలు జరుగు తున్నాయన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దానా కిషోర్, ఐఏఎస్, బెర్లిన్‌లోని భారత రాయబారి కార్యాలయంలో కాన్సులర్ మంత్రి స్టాలిన్ బాబు చీకట్ల, టామ్‌కామ్ ప్రతినిధులు పాల్గొన్నారు. రాయబారి అజిత్ గుప్తే తెలంగాణ ప్రభుత్వ ముందుచూపు విధానాన్ని ప్రశంసిస్తూ, క్రమబద్ధమైన మరియు నైతిక కార్మిక వలసలను ప్రోత్సహించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య, ఇంజినీరింగ్, ప్రత్యేక నైపుణ్య వృత్తులు వంటి పలు రంగాలలో తెలంగాణ యువతకు కొత్త అవకాశాలు లభించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## కేటీఆర్ పర్యటనకు ఘన ఏర్పాట్లు




**మంచిర్యాల, 10,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈనెల 12 న పర్యటన నేపథ్యంలో, మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు కూడా పాల్గొన్నారు. పర్యటనను విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని నాయకులు సూచించారు. పార్టీ కార్యకర్తలు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ వైద్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 10, (ప్రజా జ్యోతి)** ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుం డా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న మెరు గైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణం లోని హమాలీవాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీ హెచ్‌సీ)లో హోమియోపతి వైద్య పితామహుడు డాక్టర్ శా మ్యూల్ హనీమన్ 271వ జ యంతిని పురస్కరించుకుని 'ప్రపంచ హోమియోపతి దినోత్సవ' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ ఆయుష్ వైద్య విధానాలైన హోమియోపతి, ఆయుర్వేదం, యునానీ, యోగా ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎలోపతి మందుల వల్ల దుష్ప్రభావాలు ఎదుర్కొనే వారికి హోమియోపతి ఒక అద్భుతమైన ప్రత్యామ్నాయమని ఆయన వివరించారు. ఈ వైద్యంపై తనకున్న నమ్మకాన్ని పంచుకుంటూ, తన వ్యక్తిగత అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని, రిమ్స్‌లో అందుబా టులో ఉన్న టిఫా స్కాన్, రెగ్యులర్ చెకప్‌లను వినియోగించుకోవడం ద్వారా ఆరోగ్య వంతమైన శిశువుల జననానికి బాటలు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్య వసరమైతే తప్ప బయట కు రావద్దని కోరారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఓఆర్ఎస్ ద్రావణాన్ని అందుబాటులో ఉంచుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వ దవాఖానాలు, బస్తీ దవాఖానాల ద్వారా అందుతున్న ఉచిత సేవలను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సందర్శించిన ఉపసర్పంచ్ టాక్రె సాగర్



**అదిలాబాద్ టౌన్,ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి )** అదిలాబాద్ జిల్లా బేల మండలం చేప్రాల గ్రామంలో ఉపాధి హామీ పనులను ఉప సర్పంచ్ టాక్రె సాగర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి కూలీలు ఎండలో పనిచేస్తున్న వారికి ఒ. ఆర్. ఎస్ ప్యాకెట్లను ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ టాక్రె సాగర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన భూవన్ అనే ఆన్లైన్ యాప్ వల్ల కూలీలకు చాలా ఇబ్బంది ఏర్పడుతుంది అని అన్నారు. ఉదయం ఫోటో క్యాప్చర్ చేస్తేనే పనులకు వెళ్ళచ్చు క్యాప్చర్ రానివారు పనిచేయరాదు క్యాప్చర్ రాణి కూలీల పరిస్థితి ఎలా ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం వరకు కూలీలు ఫోటో క్యాప్చర్ కోసం వేచి ఉండాల్సి వస్తుందన్నారు. ఇంత సమ యం తీసుకుంటే కూలీల పరిస్థితి ఎలా పాత పద్ధతిలో మాస్టర్ రోల్ పేపర్ పైన సంతకాలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ నికి నివే దిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేస్త్రం దౌలత్ కార్య దర్శి అర్షద్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవురావ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోండి

**-సిఐ గురుస్వామి**



**సోనాల, ఏప్రిల్ 10: (ప్రజాజ్యోతి)::** సోనాల మండల కేంద్రంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. సిఐ గురుస్వామి, ఎస్సై పురుషోత్త వాహనదారులకు, స్థానిక యువతకు రోడ్డు ప్రమాదాల నివారణపై కీలక సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణ రక్షణ కవచమని సిఐ గురుస్వామి పేర్కొన్నారు.అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు తమతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ పత్రాలను తప్పనిసరిగా ఉంచుకోవాలని ఎస్సై పురుషోత్తం సూచించారు.

**అవగాహన:** రోడ్డు సంకేతాలను అర్థం చేసుకోవడం మరియు ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ద్వారా 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. పోలీసుల కీలక నిర్ణయం ఈ సందర్భంగా ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. ఇకపై గ్రామం లోని పాఠశాలలు, రద్దీ కూడళ్ల వద్ద నిరంతరం నిఘా ఉంచడం తో పాటు, నిబంధనలు ఉల్లంఘించే వారికి జరిమానాలతో పాటు కౌన్సెలింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, వాహనదారులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత పోలీస్ స్టేషన్ కు తరలింపు

**అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చట్టరీత్యా చర్యలు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం ఎస్సై అనిల్ కుమార్**

**ఏప్రిల్ 10, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గం లోని పెంచికల్పేట్ మండలంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం..గస్తీ నిర్వహిస్తున్న సమయం లో అనుమానాస్పదంగా కనిపించిన వాహనాన్ని ఆపి పరిశీలించగా అను మతులులేవని గుర్తించారు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసు కుని పోలీస్ స్టేషన్‌కు తరలించామని అన్నారు. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడు తూ.. అనుమతులు లేకుండా ఇసుక తరలించవద్దని సూచించా రు.ఎవరైనా ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కొనసా గిస్తే కఠిన చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ అనిల్ కుమార్అన్నారు

## వేసవి దృష్ట్యా స్విమ్మింగ్ పూల్ లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 10, (ప్రజా జ్యోతి)** వేస వి కాలం ప్రారంభ మైన నేపథ్యంలో ప్రజలకు, ము ఖ్యం గా యువతకు, చిన్నారులకు సౌకర్యవంతమైన వాతావరణంలో ఈత అభ్యాసం అందిం చేందుకు అన్ని ఏర్పా ట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధి కారులకు ఆదేశించారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా స్విమ్మింగ్ పూల్ లో నీటి శుభ్రత, ఫిల్టరేషన్ వ్యవస్థ, చేంజింగ్ రూములు, షవర్ సదుపాయాలు, భద్రతా చర్యలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు.పూల్ లోని నీరు నాణ్యంగా ఉండేలా తరచూ శుద్ధి చేయాలని, క్లోరినేషన్‌ను నిరంతరం పర్య వేక్షించాలని సూచించారు. పూల్‌కు వచ్చే క్రీడాకారులు, విద్యార్థు లు ఎలాంటి ఇబ్బందులు ఎదు ర్కొనకుండా అ వసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ప్రత్యే కంగా మహిళలు, చిన్నా రుల కోసం వేర్వేరు సమయాలు కేటాయించే అంశాన్ని పరిశీ లించాలని అధికారులకు తెలి పారు. అలాగే లైఫ్ గార్డులు ఎ ల్లప్పుడూ విధుల్లో ఉండేలా చూడాలని, ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీ సుకోవాలని ఆదేశించారు. వేసవి కాలంలో అధిక సంఖ్యలో ప్రజలు స్విమ్మింగ్ పూల్‌ను వినియోగించే అవకా శం ఉన్నం దున, శుభ్రత, భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడ కూడదని స్పష్టం చేశారు. క్రీడలను ప్రోత్స హించే దిశగా స్వి మ్మింగ్ పూల్‌ను అందుబాటులో ఉంచడం అత్యంత ము ఖ్యమని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, క్రీడా శాఖఅధికారి శ్రీనివాస్, స్టేడియం సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల సన్నాహక సమీక్ష సమావేశం



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** మండల తహసీల్దార్ కార్యా లయంలో శుక్రవారం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ సమావేశం నిర్వహించారు.వాంకిడి తహసీల్దార్ డి. కవిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, బూత్ లెవల్ ఆఫీసర్లు (దీూం) హాజరయ్యారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణలు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ, లోపాల సరిదిద్దడం తదితర ఎన్నికల సంబంధిత పనులపై సమగ్రంగా సమీక్ష జరిగింది. అధికారుల ద్వారా సర్పంచులు, లకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అంద జేశారు.ఓటరు జాబితా పనులను సమర్థవంతంగా, పారదర్శ కంగా పూర్తి చేయాలని అధికారులు సూచించారు. అలాగే గ్రామ స్థాయిలో ప్రజల సహకారంతో డేటా ఖచ్చితత్వాన్ని మరింత మెరుగుపరచాలని సమావేశంలో పేర్కొన్నారు.

## జాతీయ స్థాయిలో మెరిసిన ఆదిలాబాద్ ఆణిముత్యం





**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 10, (ప్రజా జ్యోతి)** దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడే సైనికుల త్యాగాన్ని తన అక్షరాల్లో అద్భుతంగా ప్రతి బింబించిన ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి కాంబ్లే రిషాంత్ జాతీ య స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందాడు. కేంద్ర రక్షణ శాఖ నిర్వహించిన ప్రతిష్టాత్మక ‘వీర గాథ 5.0’ పోటీలలో అతను తన ప్రతిభనుచాటు కొని జి ల్లా కీర్తిని దేశవ్యాప్తంగా చాటాడు. గాదిగూడ మండలం బు ద్ధమహర్ గూడ అనే మారు మూల గ్రామానికి చెందిన రిషాంత్, సైనికుల వీరత్వాన్ని హృదయాన్ని కదిలించేలా కవిత్వంగా ఆవిష్కరించాడు. దేశ వ్యాప్తంగా వేల సంఖ్యలో వచ్చిన ఎంట్రీలలో అతని కవితలు ప్రత్యేకంగా నిలిచాయి. అతని ప్రతిభను గుర్తించిన కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి స్వయంగా అభినందిస్తూ ప్రశంసా పత్రంతో పాటు మెడల్‌ను అంద జేశారు.జాతీయ స్థాయిలో మెరిసిన రిషాంత్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షాశుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సన్మానించారు. శాలువాతో సత్కరిం చి అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,“మారుమూల గ్రామం నుండి వచ్చిన విద్యార్థి జాతీయ వేదికపై గుర్తింపు పొందడం జిల్లాకే గర్వకారణం. రిషాంత్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించా లని ఆశిస్తున్నాను” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డి ఈ ఓ రాజేశ్వర్, అధి కారులు అజయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సోనాల మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం.



**సోనాల ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి.** ఈరోజు సోనాల మండల కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశానికి మండల కోఆర్డినేటర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్యాల కరుణాకర్ మరియు కోఆర్డినేటర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బద్దం పురుషోత్తం రెడ్డి గార్లు హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ ఏజెంట్ల నియామకం, సమావేశంలో చర్చించడం జరిగింది. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా పాలన ఫలాలు పేద ప్రజలకు ప్రతి గ్రామంలో అందే విధంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల పోతన్న, గుడాల అనీష్, గుడాల శేఖర్, రామాయి రాము, లోలపు పోశెట్టి, తుల అజయ్, షేక్ మహమూద్, అమృత్ పాటిల్, రాందాస్, శ్రీనివాసులు పాల్గొన్నారు

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షి షా






**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 10, (ప్రజా జ్యోతి)** స్థానిక శాంతి నగర్ లోని ఎల క్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈ వివిఎం) భద్రతా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి నెల నిర్వహించే సాధార ణ తనిఖీల్లో భాగంగా ఆయన గోదామును సందర్శించి, యం త్రాల భద్రతను, నిల్వ గదుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీ లించారు. ఈ సందర్భంగా గో దాముకు వేసిన సీళ్లను, రిజి స్టర్లను తనిఖీ చేసిన కలెక్టర్ భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలె క్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్ని కల సంఘం నిబంధనల ప్రకా రం ఈవీఎంల భద్రత విష యంలో ఎటువంటి రాజీ పడ కూడదని అధికారులను ఆదే శించారు. గోదాం పరిసరాల్లో నిరంతరం పహారా ఉండాలని, అగ్నిమాపక పరికరాలు అం దుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వర్షం కారణం గా తేమ చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లోపల ఉన్న యంత్రాల రికార్డులను ఎప్ప టికప్పుడు అప్‌డేట్ చేయాల ని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో రెవెన్యూ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది, త దితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ పేపర్ మిల్లు లో గుర్తింపు కార్మిక సంఘశీ ఎన్నికలు నిర్వహించాలి





### అప్రజాస్వామ్యంగా వస్తున్న ఎస్పీఎం యజమాన్యం

### మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు జే. మల్లికార్జున్:

**ఏప్రిల్ 10, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలంలో ఉన్న సిర్పూర్ పేపర్ మిల్లు యజమాన్యం గుర్తింపు కార్మిక సంఘం వెనుకలు నిర్వహించాలని మద్దూర్ సంఘం యూనియన్ అధ్యక్షులు జే.మల్లికార్జున్ డిమాండ్ చేశారు. ఎస్పీఎంలో ఎన్నికలు నిర్వహించ. కుండాఅప్రజాస్వామ్యంగా యజమాన్యం వ్యవహరి స్తుందని మండిపడ్డారు. వెంటనే కార్మిక సంఘం ఎన్నికల నిర్వహించాలని కోరారు. కార్మిక యూని యన్ జనరల్ సెక్రెటరీ కూషణ రాజన్న అధ్యక్షత న ఏర్పాటు చేసిన కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లి కార్జున్ ఈ సందర్భంలో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో అనేక పరిశ్రమ లలో ఎన్నికలు జరుగు తున్నటికీ సిర్పూర్ పేపర్ మిల్లు యాజ మాన్యం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి లేబర్ కోడ్లను అడ్డుపెట్టుకొని ఎన్నికలకు అడ్డ తగులు తుందని అన్నారు. ఇది సరైన ధోరణి కాదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్లును ఇంకాఆమోదించలేదని,రాష్ట్రంలో ఇంకా రూల్స్ ఫ్రేమ్ కాలేదని, రాష్ట్రంలో ఎక్కడ లేబర్ కోడ్స్ అమలు కావడం లేదని, రాష్ట్రంలో అనేక పరిశ్రమ లో ఎన్నికలు జరుగు తున్నాయని అన్నారు. ఈ మధ్యకాలంలో పది పరిశ్రమలలో ఎన్నికలు నిర్వహించారని, తెలిపారు. ఎస్పియంలో కూడా గుర్తింపు కార్మిక సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎస్పీయం మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపాల్ మాట్లాడుతూ 2026 ఏప్రిల్01 నుండి ఎస్పిఎం కార్మికులకి చెల్లించవలిసిన వేతన ఒప్పందశీ సజావుగా జరగాలంటే గుర్తింపు కార్మిక సంఘం తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఎస్పీ,యంలో అనేకచట్టబద్ధమైనటు వంటి సౌకర్యాలు కూడా యాజమాన్యం కావాలని తాత్సారం చేస్తుందని, ఎగవేత ధోరణితో వ్యవ హరీస్తుందని, పరిశ్రమ తెరిసి 8 సంవత్సరాలు గడుస్తున్న పూర్తిస్థాయిలో ఉత్పత్తి వస్తుంది. కార్మికు లకు రావలసినటువంటి కనీస సౌకర్యాలు కల్పించ డంలో యాజమాన్యం మొండిగా వ్యవహరి స్తుందని అన్నారు. కార్మి కులు తీవ్రమైనటువంటి అన్యాయానికి గురి అవుతున్నారని అన్నారు ఇలాంటి పరిస్థితిలో గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల కోసం అన్ని యూనియన్లు కలిసి యాజమాన్యం మీద ఒత్తిడి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇందుకోసం సీఐటీయూ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎం మజ్దూర్ యూనియన్ ఉపాధ్యక్షులు ముంజం శ్రీనివాస్, మహమ్మద్ షబ్బీర్, మొగిలి వెంకటేష్, సహాయ కార్యదర్శులు గడమల్ల మహేష్, కాశీపేట రాజేందర్, రామ్ శెట్టి రాజన్న, బిల్ల రమేష్, కోశాధికారి నీలి రాజన్న సీఐటీయూ జిల్లా ఎస్పీయం అధ్యక్ష కార్య దర్శులు ఆర్,త్రివేణి. రాజేందర్. పేపర్ మిల్ లోని వివిధ డిపార్ట్మెంట్ లోని కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల పొట్టకొడుతున్న కేంద్ర ప్రభుత్వ నూతన చట్టాన్ని తిప్పికొట్టాలి

### పాత చట్టాన్ని యధా విధిగా కొనసాగించాలి

### ఉపాధి హామీ కూలీ లకు సౌకర్యాలు కల్పించని అధికారులు

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్:

### తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట్ల శ్రీనివాస్:



**ఏప్రిల్ 10, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని కాగజ్ నగర్ మండలం పరిధిలోని అనుకోడా గ్రామంలో పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీల ప్రదేశాన్ని పర్యటించి సందర్శించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వినర్ ముంజం ఆనంద్ కుమార్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోటా శ్రీనివాస్ అధికారులు ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం విమర్శించారు ఉపాధి హామీ కూలీల హక్కులపై కూలీలకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ విబిజి రామ్ జి పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన చట్టం ఉపాధి హామీ కూలీల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పథకం జీవనా ఆధారంగా మారిందని అన్నారు. ఈ సమయంలో, కూలీలకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యతను వదిలేసి, కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం పేరు తో ఉపాధి అవకాశాలను తగ్గించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ చట్టం అమలు చేస్తే, వేలాది మంది కూలీలు నిరుద్యోగులవుతారని, వారి కుటుంబాలు ఆర్థికంగా కష్టాల్లో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, వారికి భరోసా కల్పించాల్సింది పోయి, ఈ చట్టం ద్వారా కూలీ లకు ఉరితాడుగా మారిందని విమర్శించారు వెంటనే ఈ నూతన చట్టాన్ని రద్దు చేసి,పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే, కూలీలకు కనీస వేతనాలు సమయానికి చెల్లింపులు, పనిదినాల పెంపు వంటి అంశాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు ఐక్యంగా పోరాటం చేసి తమ హక్కులను సాధించు కోవాలనిపిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గ్రామంలో వెల్లి విరిసిన ఐక్యత
# 62 కుటుంబాల ఆడపడుచుల ఉదారత

**నేరడిగొండ, ఏప్రిల్ 10: (ప్రజాజ్యోతి):** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో తమకు సాటిలేరని నిరూపించారు ఆ గ్రామ ఆడబిడ్డలు. ఆడంబరాలకు పోకుండా, తోటి సోదరి వివాహానికి ఆర్థికంగా అండగా నిలిచి తమ ఉదారతను చాటుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని మంగళ్ మోట తర్నం(బి) గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా అందరి ప్రశంసలు అందుకుంటోంది.



**వివరాల్లోకి వెళ్తే..మంగళ్ మోట తర్నం(బి)**

గ్రామానికి చెందిన పెందుర్ కిషన్ కుమార్తె పెందుర్ హారిక వివాహం నిశ్చయమైంది. పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్న గ్రామ ఆడపడుచులు అద్భుతమైన నిర్ణయం తీసుకున్నారు. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల ప్రకారం, వివాహాల్లో కట్నకానుకల వేధింపులు లేనప్పటికీ.. పెళ్లి ఖర్చుల కోసం ఆ కుటుంబం ఇబ్బంది పడకూడదని వారు భావించారు.పొదుపు సొమ్ముతో ఆర్థిక సాయం గ్రామంలోని 62 కుటుంబాలకు చెందిన ఆడపడుచులు అందరూ ఏకమై, తాము దాచుకున్న పొదుపు సొమ్ము నుంచి రూ. 42,551 సేకరించారు. ఆ మొత్తాన్ని పెళ్లికూతురు కుటుంబానికి అందజేసి తమ ఐక్యమత్యాన్ని, మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కుంరం భీంరావ్, దేవారి పేందుర్ మారుతి, మహాజన్ సిడం శ్యారావ్, సర్పంచ్ అల్లూరి నీరాజ శివరెడ్డి, ఉప సర్పంచ్ జుగ్నాక్ నాందేవ్ పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ పెద్దలు: కుంరం గంగారాం, అత్రం ఈశ్వర్ (మాజీ ఉప సర్పంచ్) తోడసం మన్కు, సిడం గంగారాం, కుంరం అమృత్ రావు, కుంరం తుల్సిరం, పెందూర్ భాపురావు, మెస్రం లింగు, కుంరం రామారావు, మడవి తుకారాం, జగ్నక్ నందేవ్, మెస్రం ప్రవీణ్, తొడసం రవి, పెందుర్ సుంగు, కుంరం లక్ష్మణ్ తదితరులు పాల్గొని ఆడబిడ్డల చొరవను అభినందించారు.

# జిల్లాలో ఇసుక దందా పై విస్తృత తనిఖీలు







**అడ్డగోలుగా రవాణా**

**అక్రమ రవాణా చట్ట రిత్యా చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హెచ్చరిక**

**ఖానాపూర్ ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి )** జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని అడ్డగోలుగా ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పు అని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల హెచ్చరించారు ఇసుక అక్రమ రవాణా చేసే వారి భరతం పడతామన్నారు గత వారం రోజులుగా నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా అక్రమ నిల్వలను పూర్తిగా అరికట్టేందుకు అత్యంత కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు, దాడులు నిర్వహిస్తున్నారని అన్నారు ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత వారం రోజులుగా జిల్లాలోని సారంగపూర్, లోకేశ్వరం, బాసర, భైంసా,భైంసా రూరల్, లక్ష్మణచందా మండలాల పరిధిలో ప్రత్యేక బృందాలతో విస్తృతంగా రైడ్లు నిర్వహించి, అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్లు, టిప్పర్లు, ఇతర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకుంటూ, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు అక్రమంగా ఇసుకను నిల్వ చేసి వ్యాపారం చేస్తున్న వారిని కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటుమని ఇందులో భాగంగా భైంసా పట్టణప్రాంతంలో అక్రమ ఇసుక కుప్పల మీద భైంసా ఇన్స్పెక్టర్ భైంసా తహసీల్దారుకి లేఖ రాసి, అక్రమంగా తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు అలాగే సారంగాపూర్ మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 30 ట్రాక్టర్ల ఇసుక డంప్ తో పాటు ఇసుక జేసీబీ సీజ్ చేసి, కేసు పెట్టడం జరిగింది.వీటితో పాటు భైంసా రూరల్ పోలీస్ స్టేషన్పరిధిలో ఇసుక అక్రమ రవాణా పరంగా 2 కేసులు, లోకేశ్వరం పరిధిలో 13 ట్రాక్టర్ల అక్రమ ఇసుకను సీజ్ చేయడం జరిగింది.బాసర మండల పరిధిలో 2 కేసులు నమోదు చేసి,50 టన్నుల ఇసుక,అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 టిప్పర్ వాహనాలను,2 మొబైల్ ఫోన్లను సీజ్ చేయడం జరిగింది. ఇసుక స్మగ్లింగ్‌ను అలవాటుగా చేసుకున్న నేరస్థులపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, జిల్లాలో ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలించినా, నిల్వ ఉంచినా, సంబంధిత నిబంధనలను ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అవసరమైతే పీడీ యాక్ట్ (పీడీ యాక్ట్ ) కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు అమలు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఇప్పటికే పలువురు అనుమానితులపై డేటా సేకరణ, వారి గత చరిత్ర విశ్లేషణ జరుగుతుండగా, అవసరమైన సందర్భాల్లో కఠిన నిర్బంధ చర్యలు తీసుకునేందుకు పోలీస్ శాఖ డేగ కన్నుతో వ్యవహారిస్తుందనిన హెచ్చరించారు ఇసుక అక్రమ రవాణాను నిర్మల్ జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. ఇది ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించడమే కాకుండా, పర్యావరణానికి తీవ్రమైన హానిని కలిగిస్తుంది. నదుల సహజ ప్రవాహం దెబ్బతినడం, భూగర్భ జలాల స్థాయి పడిపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అందుకే ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకొని ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తున్నాము," అని స్పష్టం చేశారు.అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తులు కఠిన చట్టపరమైన చర్యలను తప్పించుకోలేరని, అవసరమైతే వారి పై పీడీ యాక్ట్ కింద నిర్బంధ చర్యలు కూడా తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి పూర్వ విద్యార్థుల 30 వేల ఆర్థిక సాయం



**ఖానాపూర్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి )**కొరిటికల్ గ్రామంలో పదవ తరగతి బ్యాచ్ కు చెందిన చిన్ననాటి మిత్రుడు చుక్కల నారాయణ అనారోగ్యంతో ఇటీవల చనిపోవడంజరిగింది విషయం తెలుసుకున్న 1993 94 ఖానాపూర్ ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు కలిసి 30 వేల రూపాయలనగదు ఆర్థిక సహాయం అందజేసి చిన్ననాటి మిత్రుని ఆత్మ శాంతితో పాటు ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు ప్రత్యేక చొరవ చూపి అడ్డగడ్డ రమేష్ కుమార్, స్నేహితుల ద్వారా డబ్బులు జమ చేశారు ఇందులో స్వామి శ్రీను జోగు, ఆన్కార్ రవి భలేకర్ రంజిత్ అనిల్ టైలరింగ్, సోఫారి గంగాధర్, నడిమట్ల కిషన్, జంగాల శంకర్, అట్లాగడ్డ రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ చైర్పర్సన్ అంకం మౌనిక మహేందర్ ను సన్మానించిన వాసవి ఆలయ కమిటీ



**ఖానాపూర్ ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ లను స్థానిక ఖానాపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆలయ కమిటీ సభ్యులు సన్మానించిశుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లు నాయకులు గుమ్ముల ఆనంద్ కుమార్ బొప్పారపు సత్యవతి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి నాయకులు ఎనగందుల నారాయణ దాన్పల్లి సుధాకర్ ఎనగందుల కుమార్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం చేసిన టి. ఆర్. పి జిల్లా అధ్యక్షుడు తాళ్ల రవీందర్



**అదిలాబాద్ టౌన్,ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ హాస్పిటల్ నందు శుక్రవారం డయాలసిస్ రోగి రాథోడ్ పరశురాం ప్రాణం ప్రమాదంలో ఉన్నాడని విషయం తెలియగానే, క్షణం కూడా ఆలస్యం చేయకుండా ( టి.ఆర్. పి) తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్ల రవీందర్ వెంటనే రిమ్స్ కు వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తాళ్ల రవీందర్ మాట్లాడుతూ పదవుల కన్నా ప్రాణం మిన్న అని, ప్రతి ఒక్క రక్తపు చుక్క ప్రాణాలను నిలుపుతుందన్నారు. నేటి యువకులు సామాజిక బాధ్యత తో రక్తదానం చేయడానికి ముందుకు రావాలని చెప్పారు. ఆ నిరుపేద కుటుంబం కన్నీళ్లు తుడుస్తూ ఆపద్బాంధవుడిగా నిలిచి రక్తదానం చేసిన జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్ పట్ల పలువురు హర్షం చేశారు.

# విద్యార్థినుల భద్రతపై నిర్మల్ పోలీసుల ప్రత్యేక దృష్టి

**షీ టీమ్ ఆధ్వర్యంలో నర్సింగ్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**

**సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వినియోగం పై ప్రత్యేక అవగాహన**

**మహిళల భద్రతే మా ప్రథమ కర్తవ్యం జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**







**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 10 ,( ప్రజా జ్యోతి ).** నిర్మల్ పట్టణంలోని నాగార్జున నర్సింగ్ కాలేజీలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశానుసారం ఈరోజు షి టీమ్ ఆధ్వర్యంలో సుమారు 70 మంది నర్సింగ్ కళాశాల విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఇందులో భాగంగా మొదటగా షీ టీమ్‌ను ఎలా సంప్రదించాలి, ఎలాంటి పరిస్థితుల్లో షి టీమ్ సహాయం తీసుకోవాలి అనే విషయాలను సులభంగా అర్థమయ్యేలా షి టీమ్ సిబ్బంది విద్యార్థులకు వివరించారు. ఏ సమస్య వచ్చినా భయపడకుండా ముందుకు రావాలి అనే సందేశాన్ని బలంగా సందేశమిచ్చారు. ఆ తర్వాత సైబర్ క్రైమ్‌ల గురించి వివరించారు. ఈ రోజుల్లో మొబైల్, సోషల్ మీడియా వినియోగం పెరిగిన నేపథ్యంలో సైబర్ దాడులు ఎలా జరుగుతాయి, వాటి నుంచి ఎలా రక్షించుకోవాలి అనే విషయాలను ఉదాహరణలతో చెప్పి అవగాహన కల్పించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 100 / 112 నంబర్లకు కాల్ చేయాలని, అలాగే సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ ఉపయోగించా లని సూచించారు. టీ–సేఫ్ యాప్ ద్వారా కూడా సహాయం పొందవచ్చని వివరించారు.బాల్య వివాహాలు, మహిళల అక్రమ రవాణా వంటి సామాజిక సమస్యలపై కూడా అవగాహన కల్పించారు. వేధింపుల రకాలు, వాటిని ఎలా ఎదుర్కోవాలి, ఎవరిని సంప్రదించాలి అనే అంశాలను స్పష్టంగా చెప్పారు.ఈ కార్యక్రమం లో షి టీమ్ సిబ్బంది తో పాటు, కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో ఇసుక మాఫియాకు చెక్







**జిల్లాలో ఇసుక దందా పై విస్తృత తనిఖీలు చేపడుతున్న నిర్మల్ పోలీసులు**

**ఇసుక అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము**

**ఇసుక అక్రమ రవాణా చేసే వారి భరతం పడతాం జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 10 ,( ప్రజా జ్యోతి ).** నిర్మల్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది.ఇసుక అక్రమ రవాణా చేసే వారి భరతం పడతామని జిల్లా పోలీస్ శాఖ హెచ్చరిస్తోంది.గత వారం రోజులుగా నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా మరియు అక్రమ నిల్వలను పూర్తిగా అరికట్టేందుకు అత్యంత కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు, దాడులు నిర్వహిస్తున్నారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత వారం రోజులుగా జిల్లాలోని సారంగపూర్, లోకేశ్వరం, బాసర, భైంసా,భైంసా రూరల్, లక్ష్మణచందా మండలాల పరిధిలో ప్రత్యేక బృందాలతో విస్తృతంగా రైడ్లు నిర్వహించి, అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్లు, టిప్పర్లు, ఇతర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకుంటూ, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది.అక్రమంగా ఇసుకను నిల్వ చేసి వ్యాపారం చేస్తున్న వారిని కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా భైంసా పట్టణ ప్రాంతంలో అక్రమ ఇసుక కుప్పల మీద భైంసా ఇన్స్పెక్టర్ భైంసా తహసీల్దారు గారికి లేఖ రాసి, అక్రమంగా తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా సారంగాపూర్ మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 30 ట్రాక్టర్ల ఇసుక డంప్ తో పాటు ఇసుక సీజ్ చేసి, కేసు పెట్టడం జరిగింది.వీటితో పాటు భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా పరంగా 2 కేసులు లోకేశ్వరం పరిధిలో 13 ట్రాక్టర్ల అక్రమ ఇసుకను సీజ్ చేయడం జరిగింది. బాసర మండల పరిధి లో 2 కేసులు నమోదు చేసి,50 టన్నుల ఇసుక,అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 టిప్పర్ వాహనాలను,2 మొబైల్ ఫోన్లను సీజ్ చేయడం జరిగింది. ఇసుక స్మగ్లింగ్‌ను అలవాటుగా చేసుకున్న హాబిచువల్ నేరస్థులపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ,జిల్లాలో ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలించినా, నిల్వ ఉంచినా, సంబంధిత నిబంధనలను ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు అమలు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఇప్పటికే పలువురు అనుమానితులపై డేటా సేకరణ, వారి గత చరిత్ర విశ్లేషణ జరుగుతుండగా, అవసరమైన సందర్భాల్లో కఠిన నిర్బంధ చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను నిర్మల్ జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. ఇది ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించడమే కాకుండా, పర్యావరణానికి తీవ్రమైన హానిని కలిగిస్తుంది. నదుల సహజ ప్రవాహం దెబ్బతినడం, భూగర్భ జలాల స్థాయి పడిపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అందుకే ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకొని ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తున్నాము అని స్పష్టం చేశారు.అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తులు కఠిన చట్టపరమైన చర్యలను తప్పించుకోలేరని, అవసరమైతే వారి పై పీడీ యాక్ట్ కింద నిర్బంధ చర్యలు కూడా తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హెచ్చరించారు.

## వడూర్ గ్రామ పంచాయతీలో చలివేంద్రం ప్రారంభం




**నేరడిగొండ, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలదాహార్తిని తీర్చేందుకు నేరడి గొండ మండలంలోని వడూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ అడేపు శ్రీకాంత్ మరియు పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి (సెక్రటరీ) సద్దాం రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో బాటసారులకు, గ్రామస్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, వార్డు సభ్యులు లక్ష్మణ్, సురేష్, గ్రామస్తులు వీరన్న, ప్రశాంత్ మరియు ఇతర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ, ఎమ్మెల్యే తప్పుడు ప్ర చారంపై కేసు నమోదు చేయాలి

**మాజీ మంత్రి జోగు రామన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 10, (ప్రజా జ్యోతి)** ఎంపీ, ఎమ్మెల్యే విడుదల చేసిన మోసపూరిత మాస్టర్ ప్లాన్ పై తక్షణం చర్యలు తీ సుకోవాలని మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు డు జోగు రామన్న డిమాండ్ చేశారు. మరో పక్క కేంద్ర వి మానయ శాఖ మంత్రి రామ్మో హన్ నాయుడు అదిలాబాద్ ఎయిర్పోర్ట్ ఎలాంటి మాస్టర్ ప్లాన్‌రూపు దిద్దడం జరగలేదని పత్రికాముఖంగా తెలిపిన ప్పటికిని, ముందస్తుగా ఎంపీ ఎమ్మెల్యే మోసపూరిత ప్రకట నలతో ఆదిలాబాద్ ప్రజలను ఎందుకు భయాందోళనకు గురి చేస్తున్నారని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. తక్షణం ఎంపీ ఎమ్మెల్యే పై 420 కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ జిల్లా డిపిఓ కార్యాలయంలో ఏ ఎస్ పి మౌనికని కలిసి ఫిర్యాదు అందజేశారు. తక్షణం వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భం జోగు రామన్న మాట్లాడుతూ ఎలాంటి నిజాదారణ లేని డూ ప్లికేట్ మాస్టర్ ప్లాన్ పత్రి కా ముఖంగా 4 నెల 28వ తేదీన ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎం పీ నగేష్ డూప్లికేట్ మాస్టర్ ప్లాన్ ను రూపొందించి విడుదల చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కేంద్ర విమాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఈనెల 17న బృందాలతో సర్వే నిర్వ హించడం జరుగుతుందని తెలపడంతో వీరు చేసిన మోసం బయట పడుతుందన్నారు. ఎమ్మెల్యే మోసపూరిత ప్రకటనలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని అన్నారు. తక్షణం వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణ అధ్యక్షులు అజే య్, వెనగంటి ప్రకాష్, ఆత్రం వెంకటేష్, అన్నెలా వసంత్,, అశోక్ స్వామి పందిరి బుమన్నా, అనిల్ ధమ్మపాల్, కొండ గణేష్, బట్టు సతీష్,సృజన్, దివిటీ రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.